కోరాడకు సౌశీల్య పురస్కారం ప్రదానం



కార్యక్రమంలో పాల్గొన్న తెలుగు ప్రముఖులు, విద్యార్థులు



కోరాడ మహదేవశాస్త్రికి సౌశీల్య పురస్కారం ప్రదానం చేస్తున్న దృశ్యం

టీ.నగర్, న్యూస్‌లైన్:

శిష్య బృందం సమక్షంలో కోరాడ మహదేవశాస్త్రికి సౌశీల్య పురస్కార ప్రదానం శనివారం ఘనంగా జరిగింది. ఆచార్య ఆర్వీఎస్ సుందరం తన మాతృమూర్తి సుశీల పేరుమీద ఈ సౌశీల్య పురస్కారం నెలకొల్పారు. మద్రాసు విశ్వవిద్యాలయం తెలుగు శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమం వర్సిటీ మెరీనా ఆవరణంలోని రజతోత్సవ ప్రాంగణంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ఆచార్య తంగిరాల సుబ్బారావు అధ్యక్షత వహించారు. అధ్యక్షుల తొలిపలుకుల అనంతరం సౌశీల్య పురస్కార ప్రదాన కార్యక్రమం జరిగింది. ఈ సౌశీల్య పురస్కారంతో పాటు ₹ 10వేల నగదు అందజేసి శాలువతో ఆయన్ని ఘనంగా సత్కరించారు. అనంతరం ఆయన శిష్యులైన ఆచార్య తంగిరాల సుబ్బారావు, ఆచార్య ఎల్‌బీ.శంకరావులు, బెంగళూరు విశ్వ విద్యాలయం తెలుగు శాఖ తరపున డాక్టర్ జీఎస్ మోహన్, మద్రాసు విశ్వ విద్యాలయం తెలుగు శాఖ తరపున డాక్టర్ మాడభూషి సంపత్‌కుమార్, ఆల్ ఇండియా రేడియో జి.లలిత మహదేవశాస్త్రిని శాలువతో సత్కరించారు. అనంతరం శాఖ తరపున సభాధ్యక్షులు వక్తలను సత్కరించారు. ముందుగా ఆర్వీఎస్ మాట్లాడుతూ తన తల్లిపై ఉన్న అపార ప్రేమానురాగాలు, ఆప్యాయతల కారణంగా ఈ సౌశీల్య పురస్కారాన్ని నెలకొల్పినట్లు తెలిపారు. అనంతరం రాజధాని కళాశాల తెలుగుశాఖ విశ్రాంతాచార్యులు దేవెళ్ల చిన్నికృష్ణయ్య మాట్లాడుతూ ఆర్వీఎస్ తన తల్లి పేరు మీద పురస్కార ప్రదానం చేయడం సంతోషంగా ఉందని అభినందించారు. బెంగళూరు విశ్వ విద్యాలయం తెలుగు శాఖ అధ్యక్షులు ఆచార్య జీఎస్ మోహన్ మాట్లాడారు. సౌశీల్య పురస్కారాన్ని తన గురువు మహదేవశాస్త్రికి ప్రదానం చేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. మద్రాసు విశ్వ విద్యాలయం భాషా శాస్త్రానికి పుట్టినిల్లని, భాషా శాస్త్ర అభివృద్ధికి కోరాడ వంశీయులు విశేష కృషిచేశారని కొనియాడారు. అనంతరం రాజధాని కళాశాల తెలుగు శాఖ విశ్రాంత ఆచార్యులు ఎల్‌బీ శంకరరావు మాట్లాడారు. పదిమంది ఉపాధ్యాయుల కంటే ఒక ఆచార్యుడు గొప్ప అని, వందమంది ఆచార్యుల కంటే ఒక తండ్రి గొప్ప అని, వేయిమంది తండ్రుల కంటే ఒక తల్లి మిన్న అని పేర్కొన్నా రు. అలాంటి తల్లిపేరుపై ఆర్వీఎస్ సౌశీల్య పురస్కారం ప్రదానం చేయడం అభినందించదగిన విషయమని పేర్కొన్నారు. అనంతరం పురస్కార ప్రదానకర్త మాట్లాడారు. భాష గురించి, భాష ఎలా పనిచేస్తుంది, పదాలకు ఉన్న ఉత్పత్తులను ఉదాహరణలతో వివరించారు.

అనంతరం మాడభూషి సంపత్‌కుమార్ మాట్లాడారు. తమ శాఖ ఆధ్వర్యంలో కోరాడ మహదేవశాస్త్రికి సౌశీల్య పురస్కారం ప్రదానం చేయడం చాలా ఆనందం గా ఉందన్నారు. ఆయన తెలుగు సాహిత్యానికి, భాషకు ఎనలేని సేవలు చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ముందుగా ఆర్వీ ఎస్ సుందరంను సన్మానించారు. దశరథరామిరెడ్డి, వీఎకే రంగారావు, కావల నాగభూష ణం, గుడిమెట్ల చెన్నయ్య తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కాగా ఈ పురస్కార ప్రదాన కార్యక్రమం రోజు ఆర్వీఎస్ జన్మదినం జరగడం విశేషం.